RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :03 పేజీలు : 6 మంగళవారం 03 జూన్ 2025

# ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో గత ప్రభుత్వం స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ.హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం రెవెన్యూ సదస్సులపై సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుందన్నారు. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు.

# జై తెలంగాణ అందరి నినాదం...

మన సాక్షి గొంతుక డెస్క్ జై తెలంగాణ రాష్ట్ర ప్రజల నినాదమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 'జై తెలంగాణ' నినాదంపై ఒకరు పేటెంట్ ఏమీ తీసుకోలేదన్నారు.ఇది ఓ పార్టీకి సంబంధించిన నినాదం కాదని స్పష్టం చేశారు. " కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది కాళేశ్వరంపై వేసిన ఓ దర్యాప్తు కమిషన్. స్వతంత్ర దర్యాప్తు కమిషన్‌ను రాజకీయంగా విమర్శించడం ఏంటి? భారాస, భాజపా కలిసి నడుస్తున్నాయని కవిత చెప్పారు.అదే మాట గతంలో మేం చెప్తే.. భారాస, భాజపా నేతలు హడావుడి చేశారు. ఆ రెండు పార్టీల మధ్య బంధాన్ని కేసీఆర్ కుమార్తె స్వయంగా చెప్పారు. కవిత వ్యాఖ్యలపై భాజపా, భారాస నాయకులు సమాధానం చెప్పాలి." అని శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు.



# మూడేళ్లలో అధికారం బీఆర్ఎస్‌దే



మన సాక్షి గొంతుక డెస్క్ అమెరికా పర్యటనకు వెళ్లిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని తెలిపారు.అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను ఢిల్లీ మెడలు వంచి 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను కేసీఆర్ సాకారం చేశారని కొనియాడారు.డాలస్‌లోని డాక్టర్ పెప్పర్ ఎరినా ప్రాంగణంలోరజతోత్సవాలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# 9 మందికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు..

మన సాక్షి గొంతుక డెస్క్ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు, సాహితీవేత్తలు తొమ్మిది మందికి కోటి రూపాయల చొప్పున నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాట నిలబెట్టకున్నారు.సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ తొమ్మిది మందికి రేవంత్ రెడ్డి నగదు పురస్కారం అందించారు. ఎక్కా యాదగిరి రావు, అందె శ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని ఇచ్చారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి నగదు పురస్కారాన్ని వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు.అలాగే, విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కూతురు పురస్కారాన్ని అందుకున్నారు.



# కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణకు పట్టిన శని



మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రెండు పార్టీలు తెలంగాణను నిలువునా దోపిడీ చేస్తున్నాయని, ప్రజలు తెలంగాణను రక్షించుకునేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని, ప్రజలకు ఇచ్చిన మాటమీద నిలబడుతామని చెప్పారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్ పీడను వదిలించుకొని, ప్రజలు మరో పీడను తగిలించుకున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. అవినీతి దోపిడీ పార్టీల నుంచి తెలంగాణను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడి మీద ఉందనిచెప్పారు.తెలంగాణ పోరాటం ప్రపంచ చరిత్రలో లిఖించదగ్గ పోరాటమని కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాధన కోసం బలిదానం చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ కోసం చిత్తశుద్ధితో పోరాటం చేసిన పార్టీ ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో తెలంగాణ కోసం గొంతెత్తిన పార్టీ బీజేపీ అని అన్నారు.

# నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి



మన సాక్షి గొంతుక డెస్క్ స్పందించిన రాజాసింగ్.. ' మీడియాలో ఒక వార్త నడుస్తుంది, రాజాసింగ్‌కు నోటీస్ ఇవ్వడానికి పార్టీ ప్లాన్ చేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఒకవేళ అదే నిజమైతే నోటీస్ కాదు.. ఏకంగా నన్ను సస్పెండ్ చేయండి' అంటూ రాజాసింగ్ సంచలన ప్రకటన చేశారు. అదే సమయంలో కొన్ని అనుచిత వ్యాఖ్యలు కూడా చేశారు రాజాసింగ్. ఒకవేళ నన్ను సస్పెండ్ చేస్తే అప్పుడు అందరి జాతకం బయటపెడతా. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగింది అనే నిజం చెప్పి అందరి జాతకం ప్రజలు ముందు పెడతా' అని రాజాసింగ్ పేర్కొన్నారు.ఇదిలా ఉంచితే, గత కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై రాజాసింగ్ గుర్రుగా ఉన్నారు. పార్టీకి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్.. రాజాసింగ్ వద్దకు వెళ్లి రాజీ చేసే యత్నం చేశారు. పార్టీ అభివృద్ధి కలిసి నడవాలని రాజాసింగ్‌కు సూచించారు.

# ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మన్సాన్పల్లిలోశ్రీవివేకనంద విద్యాలయ పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... ఈ యొక్క కార్యక్రమం లో మొదటగా ఈ పాఠశాలను నిర్మించిన మనసనపల్లి వాస్తవ్యులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సామ ధన్పల్ రెడ్డినీ ఘనంగా సత్కరించడం జరిగింది... అలాగే ఆ పాఠశాల లో వివిధ తరగతుల కు పాఠాలు బోధించిన టీచర్ లకు(రాజు రెడ్డి,ముత్యం, పాండు, బాల కృష్ణ,శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాము నాయక్,విజయ, రజితలకు ) కూడా సన్మానించడం జరిగింది ..ఇందులో బాగంగా చిన్న పెద్ద తరగతుల పాఠశాల విద్యార్థుల పూర్తి సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు... శ్రీ వివేకానంద విద్యాలయ మనసనపల్లి ఎక్స్ రోడ్డు... విద్యార్థినీ విద్యార్థులు... ప్రధానోపాధ్యాయులోని ఘనంగా సన్మానించి అనంతరం విద్యార్థులు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది

# నిరుపేదల ఇంటి కలను

## నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం....



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేద ప్రజల సొంత ఇంటి కలను ఇందిరమ్మ ఇండ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో బచ్చన్నపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను వారికి అందజేశారు. పత్రాలు అందుకున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇది పేద ప్రజల ప్రభుత్వమని, సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి నేరుగా అందుతాయని తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందలేదని, ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మల్లికార్జున్, మాసాపేట రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండాని ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి బి.స్వరూప్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) 11వ తెలంగాణ ఆవిర్భవన దినోత్సవం సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో జెండా కార్యక్రమం చేయడం జరిగింది. అందులో పాల్గొన్న కొండారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి బి. స్వరూప్ కుమార్,కారోబార్ రాజు, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు, మాజీ డిప్యూటీ సర్పంచ్ పెబ్బే శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి శేఖర్ అంగన్వాడి టీచర్ జగదీశ్వరి బాయ్ ఆశ వర్కర్ సుజాత సూరం పార్వతమ్మ త్రిప్పిశెట్టి సుదర్శన్ కుమ్మరి సత్యనారాయణ బుర్రి మల్లేష్ గౌడ్, కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కుమ్మరి దశరథ్, వట్టెల లింగం, ఏర్పుల లింగం, బండ మల్లేష్, గౌతపురం శ్రీకాంత్, ఆకుల నాగయ్య, హంసమ్మ, కావాలి పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు




# అంజనేయ స్వామికిప్రత్యేక మొక్కులు చెల్లించిన

## మాజీ వైస్ ఎంపీపీ దంపతులు



మన సాక్షి గొంతుకబచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం సదాశివపేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా యజ్ఞ హెూమాలతో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట జరుగుతుండగా ఆ కార్యక్రమానికి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. మండలంలో ఉన్న ప్రజలను ఎల్లప్పుడు అంజనేయ స్వామి కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి విగ్రహాలను దాతగా అందించారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం...పాల్గొన్న శ్రీరాములు



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై బీరప్ప స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బీరప్ప స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జోరాల ప్రభాకర్ మరియు రావుల మల్లేష్ కలిసి శ్రీరాములు ని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ సీనియర్ నాయకులు పెరాల శేఖర్ జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, బంగారు అనిత ప్రభాకర్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం ప్రకాష్ రెడ్డి, సంపత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, గుండె నాగార్జున, దొడ్డి శ్రీశైలం, క్యారగారి అరవింద్, గడ్డం గణేష్, గడ్డం మధుతేజ, మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్, రవి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, నిమ్మల రవికాంత్ గౌడ్, అంకంగారి రవి గౌడ్, బిట్టు, మురళీధర్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాల్ నగర్ లో

## జాతీయజెండాఆవిష్కరణ...




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంబంగారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యం అని బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ,గోపాల్ నగర్ గ్రామంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘననివాళులుఅర్పించారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు.స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా పస్తం పోశయ్య, పర్వతం యాదగిరి, వద్ది ఎల్లయ్య, పిట్టల రాములు, చింతల కర్ణాకర్, జంపయ్య, గంగరబోయిన ఐలయ్య, జనార్ధన్, నాగభూషణం, అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన డిప్యూటీ తాసిల్దార్ నవత

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. మహేశ్వరం డిప్యూటీ తాసిల్దార్ నవత జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ.... అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 కంటే మొదటి దశ నుంచి 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగపల పోరాటంతో 2014 జూన్ రెండున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది, అని డిప్యూటీ తాసిల్దార్ నవత తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో... పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, బండారి లింగం ముదిరాజ్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు గాజులపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్, పల్నాటి అశోక్ మాజీ వార్డ్ సభ్యులు, ఆయిలా శివకుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట రాములు, ఆయిల యాదయ్య గౌడ్, గ్రామపంచాయతీ కారోబార్ సురేష్,అంగన్వాడి టీచర్స్ మరియు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# ధైర్యంగా ఎదుర్కోనాలి



షాద్‌నగర్, జూన్ 2 (మన సాక్షి గొంతుక): ప్రతిఒక్కరూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనాలని, ఆత్మహత్యలు వాటికి పరిష్కారం కాదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.తాజాగా తండ్రి జయరాజ్‌ను కోల్పోయిన రాజ్ న్యూస్ రిపోర్టర్ రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే నెహ్రూ కాలనీలో పరామర్శించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్టులు కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ నేతలు రాఘవేందర్ గౌడ్, నరేష్, కాంగ్రెస్ నాయకుడు చింది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాకేష్‌ను ఓదార్చిన ఎమ్మెల్యే, "జీవితంలో చావు, పుట్టుకలు సహజం. కుటుంబానికి అండగా నిలవాలి" అని హితవు పలికారు. జయరాజ్ చిత్రపటానికి పుష్పార్చన చేశారు.అలాగే, బాబా కాలనీలో నివాసమున్న ఆంగ్ల దినపత్రిక విలేఖరి డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని ఎమ్మెల్యే శంకర్ పరామర్శించారు. ఇటీవల వెంకన్న బాబు కుమారుడు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో కుటుంబాన్ని కలిసి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి కోర్టు జడ్జి గుబ్బ ప్రభాకర్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, కాలనీ సభ్యులు శ్రీశైలం గౌడ్, హెల్త్ శ్రీనివాస్, అడ్వకేట్ బెన్నూరి చంద్రయ్య, ఎస్పీ శివ, నాయకుడు చింది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"ఇతరులతో పోల్చుకోకండి. మనకన్నా లేనివారు ఎంతోమంది ఉన్నారు. జీవితాన్ని అర్థవంతంగా సాగించాలి. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. మానసికంగా క్షీణించకుండా ఉండేందుకు వారితో సమయాన్ని గడపాలి," అని పిలుపునిచ్చారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ....



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ అని చిన్న రామచర్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోవోత్సవ కార్యక్రమం సందర్భంగా, చిన్నరామాన్ చర్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ.కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, మంత్రి. ఐలుమల్లయ్య, ఉపాధ్యక్షులు. నూనెముంతల. బాపు, మాజీ సర్పంచ్, పినింటి. బాపు రెడ్డి,ప్రధాన కార్యదర్శి యండి. అన్వర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ, యండి. రఫీ, కుండి.సిద్దులు, అడ్వాకేట్. నక్క. సిద్దులు, పూర్మ. రాంరెడ్డి, కసాల. కరుణాకర్, గుండ. నర్సిములు, కళ్లెం. రమేష్, మల్గ. బాలరాజు, గాదెపాక. దిలీప్, మల్గ. కిష్టయ్య,రామగళ్ల.రమేష్, మహిళ. అధ్యక్షురాలు. గొల్లపెల్లి. ఊర్మిళ, బూడిద.యాదమ్మ, కొత్త. కావ్య...తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులదే ప్రధాన పాత్ర



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర వెలకట్టలేనిదని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్. కొనియాడారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మలి విడత ఉద్యమకారులను ఉద్దేశించి.మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన పార్టీలకు అతీతంగా ఉంటూ రాష్ట్రాన్ని సాధించేవరకు వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం తమ వంతుగా కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మన ప్రాంతంలో సామాన్య ప్రజల నుంచి మేధావుల వరకు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తమదైన పాత్రను పోషించారు. ఉద్యమంలో భాగంగా కొందరు జైలుకు వెళ్లారని, పోలీసులు కేసులు పెట్టారని, సీమాంధ్రలో బెదిరింపులకు దిగిన భయపడకుండా రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటం తీరు నేటి యువతకు ఆదర్శనీయమని గుర్తు చేశారు. సకల జనుల సహకారంతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఇందులో ఉద్యమకారులు మొదటి వరుసలో ఉంటారని అభిప్రాయపడ్డారు. అని చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 03 జూన్ 2025



## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి , ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

స్టీల్ బాక్స్‌లో చికెన్ తీసుకువచ్చిన యువకుడు డి. నాగేష్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

శంషాబాద్ /జూన్ 02(మన సాక్షి గొంతుక :తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం శంషాబాద్ మున్సిపాలిటీలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్‌కు చెందిన యువకుడు డి. నాగేష్ ప్లాస్టిక్ కవర్లను,ఉపయోగించకుండా స్టీల్ బాక్స్‌లో చికెన్ తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ వినియోగం మానేసి పర్యావరణానికి మేలు చేసే విధంగా నాగేష్ చూపిన చైతన్యం అభినందనీయమని గుర్తించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయనను మెచ్చుకొని సన్మానించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ ఈ రోజు నుండి ప్లాస్టిక్‌కి గుడ్‌బై చెప్పాలి. చిన్న విషయమైనా దీన్ని అమలు చేయడం ద్వారా సమాజంలో పెద్ద మార్పు తీసుకురాగలమని డి. నాగేష్ నిరూపించాడు. పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి. ఇలాంటి యువతను ప్రోత్సహించాలి," అని పేర్కొన్నాడు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్‌పర్సన్, మాజీ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం మానేసేలా అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.

## "నీదెంది..? నువ్వెంత..!" షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ నేతల బాహాబాహీ



షాద్‌నగర్, జూన్ 2 మన(సాక్షి గొంతుక ప్రతినిధి):తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఒక్కసారిగా రాజకీయ విభేదాలకు వేదికైంది. ఉద్యమంలో పాల్గొన్నది ఎవరు? నిస్వార్థంగా పోరాటం చేసింది ఎవరు? అనే విషయాలపై ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బాహాబాహీకి దిగారు. మాజీ జెడ్పీటీసీ వెంకటరామిరెడ్డి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్ మధ్య ఈ మాటల తూటాలు పేలాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉద్యమకారులను, సీనియర్ జర్నలిస్టులను సన్మానించే కార్యక్రమం ప్రారంభమైంది. అదే సమయంలో "నిజమైన ఉద్యమకారులు ఎవరు?" అనే ప్రశ్నలతో బాలరాజ్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేయడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. "నీవెంత..? నువ్వెందుకు మాటలాడుతున్నావ్?" అంటూ వెంకటరామిరెడ్డి ఘాటుగా స్పందించగా, దానికి ప్రతిగా బాలరాజ్ గౌడ్ కూడా బలంగా ఎదురుతిరిగారు. పరిస్థితి అదుపుతప్పే సూచనలు కనిపించడంతో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, జాంగారి రవిలు మధ్యవర్తులుగా నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, "ఉద్యమంలో పాల్గొని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. జైలు పాలైనా రోజులున్నాయి" అని భావోద్వేగంగా వెల్లడించారు. ఎమ్మెల్యే శంకర్ ఇరువురి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ,"ఇది సభ వేదిక.. బజారుకాదు. మాటలకు నియంత్రణ ఉండాలి" అని తేల్చిచెప్పారు. వివాదం అనంతరం వెంకటరామిరెడ్డి సమావేశానికి హాజరుకాలేదు. బాలరాజ్ గౌడ్ మాత్రం కార్యాలయంలోకి వచ్చి మిగతా నాయకులతో కలిసి కూర్చొన్నట్లు తెలిసింది.

## కోమ్మగంటి శ్రీహరి గౌడ్‌కు ఘన శుభాకాంక్షలు

పుట్టినరోజు సందర్భంగా నేతలు, జర్నలిస్టుల నుంచి అభినందనలు



షాద్ నగర్, జూన్ 2 (మన సాక్షి గొంతుక):తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనుచరుడు కోమ్మగంటి శ్రీహరి గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని పలువురు నాయకులు, జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి గౌడ్‌ను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ జర్నలిస్టులు మోహన్ రెడ్డి, కేపీ, రాఘవేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, బాలరాజు గౌడ్, మహమ్మద్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, నాగి సాయిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ %-% "ఈ ప్రేమ, ఆదరణ నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది. అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.



## చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఘనంగా మానస పూజ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మానస పూజ ఉమ్మెత్తల పీఠాధిపతులు వెంకట దాసుల వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. భజన మండలి సభ్యులు శివపార్వతుల కీర్తనలతో భజనలు చేశారు. అనంతరం దేవరంపల్లి గ్రామానికి చెందిన కవిత గోవర్ధన్ రెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఓం నమశ్శివాయ: నామస్మరణతో ఆలయం మారుమోగింది.

## దేవేందర్ గౌడ్ మరణంతో బిజెపిలో తీరని లోటు



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ కటికపల్లి గ్రామ వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్ ఈరోజు స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి వెళ్లి దేవేందర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు దేవేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేవేందర్ గౌడ్ మరణించడం చాలా బాధాకరమని లేని లోటు పార్టీకి చాలా నష్టమని, పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, మండల బిజెపి మరియు బీజేవైఎం నాయకులు నివాళులు అర్పించారు.

## జెండాని ఆవిష్కరించిన పంచాయతీ సెక్రెటరీ ఈ గాయత్రి...



జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 2 (సోమవారం ): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాని ఆవిష్కరించిన పంచాయతీ సెక్రెటరీ ఈ గాయత్రి మాట్లాడుతూ నూతన తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడిందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంగంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం మానాల గ్రామంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుంకె రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాలకి ఆహ్వానం పలికిన గొల్ల కురుమ ఆలయ కమిటీ సోదరులందరికి ప్రత్యేక ధన్యవాదములు%యఎ%తెలిపారు. పూర్వ కాలం నాటినుండి ఇటువంటి ఆచార సంప్రదాయాలు పాటించడం ఎంతో గొప్ప విషయమని నేడు ఇటువంటి కార్యక్రమాలు జరపడంలో పల్లెలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని, ఆస్వామి అమ్మవార్ల దయతో అందరు సుభిక్షంగా అష్టఐశ్వర్యలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు తిరుపతి ఉపాధ్యక్షులు మధు, నాయకులు మాజీ ఉపసర్పంచ్ రాజన్న, శేఖర్, రాకేష్, తిరుపతి, మరియు కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి పౌరుడు పని చేయాలి

మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా వ్యవసాయ సహకార బ్యాంక్ కార్యాలయంపైజాతీయ జెండాఎగురవేసిన సహకార బ్యాంక్ చైర్మన్ వేధిరే హన్మంత్ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం

కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు వృథా కాకుండా వారి ఆశయ సాధన కోసం ప్రతి తెలంగాణ పౌరుడు పని చేసి తెలంగాణా రాష్ట్రని పూర్తి స్తాయిలోఅభివృద్ధిశచేసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో

మంచాల మండలం ఎంపీడీవో బాల శంకర్ ,సహకార బ్యాంక్ డైరెక్టర్ జెనిగెవెంకటేష్ యాదవ్,

మంచాల మండలం కిసాన్ సెల్

అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ లుఎద్మ నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్ ముదిరాజ్,

కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు

నూతనగంటి సదానందం,సీనియర్ నాయకులు పాంబాల బుగ్గ రాములు, కావలి శ్రీనివాస్ ముదిరాజ్, (హొటల్) మాధగోని జంగయ్య గౌడ్ ,మంచాల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్,

జంగయ్య ,అశ్వాల బాలరాజు,

మంచాల గ్రామ మాజీ వార్డ్ మెంబర్ పందుల లింగం గౌడ్,

సహకార బ్యాంక్ సిబ్బంది సంతోష్ రావుల లింగం, కోరే బుగ్గ రాములు

శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను సన్మానించిన: ఎమ్మెల్యేమేఘా రెడ్డి



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ11 ఏళ్ల సందర్భంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 ఏళ్ల కాలంలో తెలంగాణ ఉద్యమకారులను గౌరవిస్తూ మొట్టమొదటిగా ఉద్యమకారులను గుర్తించిన నేత ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నగారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్తూపం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమకారులను శాలువా తో సన్మానించిన ఎమ్మెల్యే

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# సూర్ణగంటి అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

బడంగుపేట, జూన్ 2 (మన సాక్షి గొంతుక ప్రతినిధి): బడంగుపేట మున్సిపాలిటీ 28వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తన జన్మదినం సందర్భంగా సోమవారం ఉదయం మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆమె ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆమె అర్జున్‌ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "సూర్ణగంటి అర్జున్ ప్రజలతో నిత్యం దగ్గరగా మెలుగుతూ, వారి సమస్యలపై చొరవ చూపే వ్యక్తి. అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ప్రసంసనీయమైనది. అర్జున్ లాంటి యువ నాయకులు రాజకీయాల్లో నైతికతకు నిలువెత్తు నిదర్శనం," అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమడపురం రాజు గౌడ్ మాట్లాడుతూ "బీసీ వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసే నాయకుడు అర్జున్. ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని పనిచేసే శైలితో, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు," అని అభిప్రాయపడ్డారు. జన్మదిన వేడుకల్లో బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట నరేష్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, నరీమళ్ల శ్రీనివాస్, కే. శ్రీహర్ష, రమేష్ బాబు, శివ, కిట్టు, మూర్తి తదితరులు పాల్గొన్నారు. "అర్జున్ మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు ఇంకా సమర్థవంతమైన సేవలందించాలని" హాజరైన వారంతా ఆకాంక్షించారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో హైస్కూల్ లో జెండా ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పెద్దపులి నాగారం హైస్కూల్లో ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ %-% "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల కృషి కారణమయ్యాయన్నారు. ఈ రాష్ట్ర ఫలాలను ప్రతీ పౌరుడూ అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ తొలి మరియు మలి ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, కళాకారులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వేత్తల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగిందని" గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు




# గుర్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి వయసు అందాజా 35 నుంచి 40 సంవత్సరాలు మరియు ఇతను 01-06-2025 శనివారం రోజున ఉదయం గుర్రంపోడు లోని చార్మినార్ ప్యాలెస్ టీ స్టాల్ దగ్గర దెబ్బలతో ఉండగా అతడిని 108 లో నల్గొండ గవర్నమెంటు హాస్పిటల్ కి తరలించడం జరిగింది . ప్రస్తుతం ఇతని పరిస్థితి విషమంగా ఉంది. ఇతని గురించి ఆచూకీ తెలిసినవారు గుర్రంపోడు పోలీసు వారిని సంప్రదించగలరు.



SI Gurrampode - 8712670228
CI Kondamallepally - 8712670157

# జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఎసిఎస్ పాండుయాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండల పిఎసిఎస్ కేంద్ర కార్యాలయ ఆవరణలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి. వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే. పాండు యాదవ్ లికార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, మాజీ సర్పంచ్ బండారు లింగం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉద్యమ కారుడు దిద్దేల అశోక్ ముడిరాజ్, ఆంజనేయులు గౌడ్ ,శివ, గణేష్, రాఘవేందర్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత కాడమోని ప్రభాకర్

మనసాక్షి గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగుల దో నా తండా పరిధిలోని దయ్యాల గుండు లో...మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం మండలం నాగులదోన తాండ గ్రామపంచాయతీ పరిధిలోని దయ్యాల గుండు తాండాకు చెందిన రమావత్ నికిత తండ్రి రామావత్ గోపాల్ నాయక్ కి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక మాజీ సర్పంచ్ మేగావత్ రాజు నాయక్ సుచనలతో ఉప సర్పంచ్ రమావత్ దేవేందర్ నాయక్ తో కలిసి చెక్కును అందజేసిన మహేశ్వరం మండల పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్.. కార్యక్రమంలో వద్ది శ్రీనివాస్, గోపాల్ తదితరులు ఉన్నారు



# శంకర్‌పల్లిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్, మండల పరిధిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు పురవీధుల గుండా స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక విజయానికి ప్రతిజ్ఞ చేశారు. ఏఎంసీ చైర్మన్ కాశెట్టి మోహన్ ప్రజలను ఉద్దేశిస్తూ మండల, మున్సిపల్ ప్రగతి గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు కి సన్మానం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 2 హైదరాబాద్ ఆత్మకూరు మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. విగ్రహ ఆవిష్కరకు విచ్చేసిన పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి స్వాగతం పలికిన ఆత్మకూరు మండల ప్రజలు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నద్దునూరి రఘు కు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి.. దొమ్మడి సాంబయ్య పెరమళ్ళ రామకృష్ణ పరకాల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ నీరుకుల్లా మాజీ ఎంపీటీ అర్షం వరుణ్ గాంధీ ఆత్మకూర్ మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్ ఆత్మకూరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరిపిన కాంగ్రెస్ శ్రేణులు

మన సాక్షి గొంతుక/మల్యాల తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 వ సంవత్సరాలు అయిన సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని సోనియాగాంధీ గుడి దగ్గర మండల కాంగ్రెస్ నాయకులు జాతీయ జండా ఎగరవేసి స్వీట్ పంపిణీ చేసిన నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగానంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, ప్రసాద్, కొండ బత్తిని అనిల్, తాటిపాముల జగదీశ్వర్, రాం లింగారెడ్డి, వెంకటేష్, ఇమామ్, గంగాధర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడేసీనియర్ జర్నలిస్ట్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన చిక్కిరి. పూజ శ్రీకాంత్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు మీడియా మిత్రులకు ఎప్పుడు అందుబాటులో ఉండి సలహాలు అందజేస్తూ.. తనదైన ఒక ముద్ర వేస్తూ.. మహేశ్వరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా.. మాదిగ జన చైతన్య సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మరియు టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులుగా.. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి చిక్కిరి పూజ శ్రీకాంత్ దంపతులకు.. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ... మీడియా మిత్రులు.. శుభాకాంక్షలు తెలియజేయవారు పద్మారావు మున్నూరు కాపు అన్వేషణ తెలుగు దినపత్రిక మహేష్ గౌడ్ హైదరాబాద్ ఎస్టేట్ తెలుగు దినపత్రిక రాయల్ పోస్ట్ తెలుగు దినపత్రిక యాదగిరి. అలాగే పోలీస్ నిఘా కిరణ్ తో సహా మీడియా మిత్రులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన అయితరాజు రమేష్- పద్మ దంపతుల కుమారుడు దిలీప్, కుమార్తె శివానీ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం సోమవారం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పోలు మాజీ ఎంపీటీసీలు ఆవుల వెంకన్న, శంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్గూరి నగేష్ గౌడ్, పగిళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: తెలంగాణా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన తెలంగాణా అవతరణ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి స్థానిక ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, డీసీపీ సునీతా రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కె పి వి రాజు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు మల్ రెడ్డి రామ్ రెడ్డి , ఫహీం , చల్లా నర్సింహా రెడ్డి , జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం...

మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 02 తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరవీరుల త్యాగంతో ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని ఆ అమరుల త్యాగం ఎనలేనిదని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి జాతీయ జెండాను తహసిల్దార్ శ్రీనివాస్ ఆవిష్కరించి మాట్లాడుతూ.. రైతాంగ సాయుధ పోరాటం కాస్త ప్రత్యేక తెలంగాణ పోరాటంగా మొదలయ్యి 60 సంవత్సరాలకు పైగా జరిగిన తెలంగాణ పోరాటంలో ఎందరో అమరుల త్యాగంతో ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని రాష్ట్ర సాధనలో అమరులైన వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని భూ సమస్యలు ఉన్నవారు భూభారతి చట్టం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్య, సర్వేయర్ గురువేష్, ఏ ఎస్ ఓ చంద్రశేఖర్, ఆర్ఐ నజీముద్దీన్, కార్యాలయ సబార్డినేట్ దూగుంట్ల శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది నర్మద, వనిత, జ్యోతి, ధరణి, ప్రగతి, రమేష్ సుధాకర్, సందీప్, ప్రసన్న, యాకయ్య, రవి, జానీ, సాయి, ధరణి ఆపరేటర్ లింగమూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 03 జూన్ 2025

# మంతన్ గౌరెల్లి లో వడగండ్ల వానకు ధ్వంసమైన
## ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలో మంతన్ గౌరెల్లి గ్రామంలో 2023 సంవత్సరంలో భారీ వడగండ్ల వాన కురిసి రేకుల ఇండ్లు ధ్వంసమైన ప్రతి కుటుంబానికి ఎలాంటి రాజకీయాలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ చందు నాయక్ సిపిఎం పార్టీ పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ కే తావు నాయక్ మాట్లాడుతూ..మంతన్ గౌరెల్లి గ్రామంలో 2023 సంవత్సరంలో భారీ వడగండ్ల వాన కురిసి 450 పై రేకుల ఇండ్లు ధ్వంసం అయ్యాయి. అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , అప్పటి మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఆర్డిఓ , ఎంపీడీవో , ఎమ్మార్వో గ్రామంలో పర్యటించి ధ్వంసమైన ఇంటి కుటుంబానికి ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయలేదు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ధ్వంసమైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు గ్రామంలో ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను ఆ కమిటీలో నియమించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా నచ్చిన 36 ఇందిరమ్మ ఇండ్లు అది కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కేటాయించడం ఎంతవరకు కరెక్ట్ అని విమర్శించారు. గ్రామంలో ప్రజా పాలన నిర్వహించినప్పుడు మొత్తం 468 మంది దరఖాస్తు చేసుకున్నారు .వారు అందరూ అర్హులేనని గ్రామపంచాయతీ గుర్తించిందని అన్నారు. కానీ ఇప్పుడు 36 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి, అధికారులే పూర్తిగా విచారణ జరిపి అర్హులైన నిరుపేదలందరికీ ఎలాంటి రాజకీయాలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామంలో ఉన్న నిరుపేదలను చైతన్యం పరిచి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, పార్టీ నాయకులు బట్టు జంగయ్య, కర%శీ%టొతు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా
## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు....



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ జూన్ 2. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూర్ పట్టణంలో గల ప్రభుత్వ హాస్పిటల్ లో గల రోగులకు పండ్ల పంపిణీ చేసిన తొర్రూర్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, తొర్రూరు మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు , మాజీ జడ్పీటీసీ మంగలపల్లి శ్రీనివాస్ , బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షులు రామిని (బిందు) శ్రీనివాస్ , స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తొర్రూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి , తొర్రూర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్ , మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అంకూశ్ , ప్యాక్స్ డైరెక్టర్ జనార్దన్ రాజు , మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య , గడ్డం సృష్టి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని
## ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత...



మన సాక్షి గొంతుక /తొర్రూర్ జూన్ 2.పాలకుర్తి నియోజకవర్గంలోని స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని %జూవీ% ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా %జూవీ% మండల అధ్యక్షుడు, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక దుబ్బ తండా సమీపాన 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు ఇవ్వకుండా విస్మరించడం జరిగిందని తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా నిరుపేదలను గుర్తించి అట్టి 280 ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పాలకుర్తిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో %జూవీ% పార్టీ నాయకులు, నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

# తట్టుకోలేని బీపీ తో రక్తప్రసరణ
## ఆగిపోయి యువకుడు మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తట్టుకోలేని బీపీతో రక్త ప్రసరణ ఆగిపోయి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన కొమ్ము నగేష్ (32) సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు బీపీ ఎక్కువ అవ్వడంతో ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పరిస్థితి విషమించడంతో, అక్కడ నుంచి నగరంలోని ఓవైసి ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. కాగా మృతుడుకి గత ఐదు సంవత్సరాల క్రితం వివాహం అయింది. దింతో రాయపోల్ గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి..

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ
# అభివృద్ధి ఫలాలు





స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 02 (మన సాక్షి గొంతుక) : కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు దక్కుతాయని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్ కేంద్ర జంట పట్టణం శివునిపల్లిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలసి తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, మహిళా సంఘాలకు ఎనిమిది కోట్ల 40 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కు, 39 మంది రైతులకు విత్తనాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 18 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ దేశానికి తలమానికంగా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలకు నాలుగు లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అందించారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. 800 కోట్లతో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి, 26 కోట్లతో రెవెన్యూ డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్, 50 కోట్లతో నియోజకవర్గంలోని సిసి రోడ్లు, 8 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, ఘన్‌పూర్ ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన రాజకీయ భిక్షతోనే కడియం శ్రీహరి అంటే ఒక పని చేసే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డిఓ డిఎస్ వెంకన్న, డిఆర్డీఓ వసంత, డిపిఓ స్వరూప, మున్సిపల్ కమీషనర్ రవీందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఏపిఎం కడారి కుమారస్వామి, కనకం రమేష్, స్థానిక నేతలు తోట సత్యం, ఆరెల్లి అశోక్ గౌడ్, నీల రాములు, బూర్ల రాజు, పింగళి బిక్షపతి, అంజద్ పాషా, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా
## జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులతో కలిసి జాతీయ పతాకం, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి అశోక్ కుటుంబాన్ని ఆదుకుంటాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఇందిరమ్మ ఇల్లు రాలేదని తిరిగి తిరిగి చివరికి వేరే వారికీ వచ్చి తనకు రాలేదని అక్కసుతో ఆత్మ హత్య చేసుకొని మరణించిన చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం తో మాట్లాడి వారి కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామం లో ప్రమాదం లో గాయపడిన సిద్దగోని అంజయ్య ను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు .నందివన పర్తి గ్రామం లో రాఘవేంద్ర స్వామి తండ్రి చనిపోతే వాళ్ళ కుటుంబాన్ని కూడ పరామర్శించారు. చింతపట్ల గ్రామం లో బొడ్రాయి పండుగ త్వితీయ వార్షికోత్సవములో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ రాష్ట్ర నాయకులు కొండా మధుకర్ రెడ్డి, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్,కుమ్మరిగూడెం పురుషోత్తం,రాయకంటి విజయ్ కుమార్ బిజెపి కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.